---

కర్నూలు ఎక్కడ.. కాకినాడెక్కడ.. ఏలూరు సాలూరు ఆలూరు ఎక్కడా.. వరంగల్లు ఎక్కడా..

స్టాప్.. రైల్వేగైడ్ చూడరా గురూ  శిష్యా  శాంతి.. శాంతి..

వాడవాడలనుండి వాలాము ఇక్కడ లక్కా బంగారంలా అతుక్కుపోయాములా మైడియర్

ఆహా.... కరెక్ట్

బలే బలే మంచి రోజులులే మళ్ళీ మళ్ళీ ఇక రావులే ||2||

స్టూడెంట్ లైఫే సౌఖ్యములే.. చీకు చింతకు దూరములే  || బలే బలే ||

పంపు నీళ్ళు బంద్రైతే స్నానానికి నోచుకోము గుయ్యి మని దోమలు దాడిచేస్తే శివరాత్రి జాగారణ చేస్తాము

ఉప్పూకారం లేని హోటల్ సాపాటుతో చప్పబడిపోయాము రా బ్రదర్

హా... ఎన్ని కష్టాలురా నా తండ్రి

భయపడకురా పుత్రా కష్టాలను దిగమింగేస్తాం కలకలనవ్వుతు గడిపేస్తాం

కష్టాలను దిగమింగేస్తాం కలకలనవ్వుతూ గడిపేస్తాం ||బలే బలే||

ఇంటికి పోతే పెళ్ళీ పెళ్ళని వెంటబడతారు పెద్దలు పెళ్ళి చేసుకుంటే  మేము మేమని పుట్టుకొస్తారు పిన్నలు

ఈ జంఝూటంతో విద్యనాశాయ సర్వం నాశాయ నమో నమో రా బ్రదర్

హా.. హతవిధీ.. సహనం.. సహనం.. ఉపాయం ఉంది నాయనా..

పెళ్ళికి బకాయి పెట్టేస్తాం బాధ్యతలన్నీ  సెట్టేస్తాం ||2|| || బలే బలే ||

బాధ్యతలనెన్నడూ మరచిపోరాదు ప్రగతి మార్గము నెప్పుడూ వదిలిపోరాదు

క్రమశిక్ష పాటించి కదిలిపోవాలిరా..  హియర్ .. హియర్..

ఆదర్శంగా నడవాలి అందరూ బేషని పొగడాలి ||2|| || బలే బలే ||



Contributed By: Narayana Swamy

www.telugulyrics.org